జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 22, మే 2025
www.prajajyothinews.com



## మఠంపల్లి మండలం ఊహించనంత
# అభివృద్ధి చేశాను

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుడి
అభివృద్ధి కి 2 కోట్ల రూపాయలు మంజూరు
ఎత్తి పోతల పథకం నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలి
బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని ప్రారంభించిన
రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి
నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





## నది జలాల పంపకాలలో..
# తెలంగాణ కి అన్యాయం

- కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం
- గత పాలకుల తీరుతో పదేళ్లు తెలంగాణ కి అన్యాయం జరిగింది
- మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా 71000 ఎకరాలకి సాగు నీరు
- ఇరిగేషన్ స్కీం లలో భూ సేకరణ చెసిన వెంటనే నష్ట పరిహారం
- చింతలపాలేం మండలం లో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి భూ సేకరణ జులై నాటికి పూర్తి చేయాలి
- ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కి ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకం గా నామ కరణం
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ మే 21 (ప్రజా జ్యోతి) గత ప్రభుత్వం నది జలాల పంపకాలలో తెలంగాణ కి అన్యాయం చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజ లి సిమెంట్ ఆడిటోరియం లో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లా ల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. తెలుగురాష్ట్రాలకి 811 టి యమ్ సి లు కేటాయించగా 512 టి యమ్ సి(66%) లు ఆంధ్రకి 299 టి యమ్ సి ల

## పెద్దవూర మండలంలో వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై నాగార్జునసాగర్ లో స్థల పరిశీలన
నాగార్జునసాగర్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన



## రైతు కళ్ళల్లో ఆనందమే...
# జిల్లా కలెక్టర్ లక్ష్యం

ధాన్యం కొనుగోళ్ళను ప్రణాళిక బద్ధంగా చేపట్టడంతో రైతులకు మేలు
నిత్యం పర్యటనలతో జిల్లా కలెక్టర్ పడిన శ్రమకు ఫలితం
ఇప్పటికే 60 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి
జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు
రైతుల ఖాతాల్లో 500 కోట్లు జమ
కలెక్టర్ ముందు చూపుతో రైతులకు తప్పిన తిప్పలు
కలెక్టర్ కు రైతులు కృతజ్ఞతలతో హర్షం



## అకాల వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం



## అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల సీజ్



**హాలియా,మే21(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ అనుమతి లేకుండా అడ్మిషన్లు చేపడుతున్న హాలియా పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆఫీస్ రూమ్ ను అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి బుధవారం సీజ్ చేసినట్టు తెలిపారు. అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. నేటి నుంచి పాఠశాల కార్యాలయం తెరిచిన గ్రామాలలో ప్రచారం నిర్వహించిన చట్టరీత్యా చర్యలు తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాతే పాఠశాల యొక్క కార్యకలాపాలు కొనసాగించాల్సిందిగా సిబ్బంది కి సూచించారు.

## ముగిసిన వేసవి ఉచిత శిక్షణ శిబిరం



**కోదాడ టౌన్ ,మే 21 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణ పరిధిలోని కోమర బండలో ఈనెల 7 నుంచి నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ ఉచిత వేసవి శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. విద్యార్థులు ఈ శిబిరంలో ఇంగ్లీష్, గ్రామర్, డాన్స్, మ్యూజిక్, ఇండోర్ గేమ్స్ వంటి ఆయా అంశాలపై అవగాహన పెంచుకున్నారు. నేడు ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు శిక్షణ పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అదేవిధంగా అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి పి. టి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్థవంత బోధనకై శిక్షణ

### మండల విద్యాధికారి సలీం షరీఫ్



**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా బోధన జరిపేందుకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజు శిక్షణలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాషా గణిత భావనలను కృత్యాధార పద్ధతిలో విద్యార్థులకు నేర్పేందుకు నూతన సాంకేతికత ను ఉపయోగించి బోధనను మరింత సులువుగా చేసేందుకు అందిస్తున్న ఈ శిక్షణను ఉపయోగించుకోవాల ని ఉపాధ్యాయులను కోరారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం తో పాటు ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ లో శిక్షణ ఉంటుందని తెలిపారు. వివిధ సామాజిక నేపథ్యవున్న విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి తననుగుణంగా బోధనను ఆసక్తికరంగా చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీలు రామా నాయక్, వేణుబాబు, పద్మ, రవిచందర్, అజీముద్దీన్, సుమయ్య పర్వీన్, అంకులయ్య, స్రవంతి, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**ఆత్మకూర్ ఎం మే 21(ప్రజా జ్యోతి)** ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పీసీసీ డీసీసీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి రాగానే వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని అన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కాకుండా వేరే అభ్యర్థుల విజయం కోసం ఎన్నికల ప్రచారం చేసిన వారికి 2020 తరువాత పార్టీలో చేరిన వారికి బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి అక్కడ పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీని అప్పటి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రస్తుత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కూడా విమర్శించిన నుంచి నేతలు కూడా ఈరోజు అధికారంలోకి రాగానే కారు దిగి చెయ్యి పట్టుకున్న నేతలకు ఎలాంటి పదవులు ఇవ్వొద్దు అని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి జెండా మోసి జైకొట్టిన కార్యకర్తలకు పెద్ద పీట వేయాలని కోరారు . డబ్బులు ఉన్న నాయకుడు వద్దు పార్టీ కోసం ప్రాణం ఇచ్చే నాయకునికి పగ్గాలు అప్పగించాలని అధిష్ఠానాన్ని కోరారు..

# పెద్దవూర మండలంలో వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై నాగార్జునసాగర్ లో స్థల పరిశీలన

### నాగార్జునసాగర్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన



**నల్గొండ మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. పెద్దవూర మండలం చలకుర్తిలో ఉన్న ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి) ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల లో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రం లో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.




# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



**హాలియా,మే21(ప్రజా జ్యోతి) :** ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. హాలియా పట్టణ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు సెల్ ఫోన్లు టెక్నాలజీ ఐటీ రంగాలలో భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరూ పాడుపడాలన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో కుందూరు రాజేందర్ రెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్, మజార్ మొహినుద్దీన్,జూపల్లి శ్రీనివాస్,సపావత్ పాండు నాయక్, చేరుపల్లి ముత్యాలు,నేర్మటి వెంకటరెడ్డి,గడ్డం రమణయ్య, భానుచందర్ రెడ్డి,తక్కెళ్ళపల్లి సైదులు,పాంపాటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు మాదిగ,సుంకరి హనుమంతరావు,కరెడ్ల నరసింహా, రంజిత్,కొంగరి రమణయ్య, మల్లారెడ్డి,సురభి శేఖర్,నరేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్





**కొండమల్లేపల్లి, మే 21,(ప్రజాజ్యోతి):**
మండలంలోని కొలుముంతల్ పహాడ్, మంత్రియ తండాలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదగిరి, రవి నాయక్,బంజార నాయకులు లాలు నాయక్, యస్ఐ అజ్మీరా రమేష్ నాయక్,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందమే...

# జిల్లా కలెక్టర్ లక్ష్యం

**ధాన్యం కొనుగోళ్ళను ప్రణాళిక బద్ధంగా చేపట్టడంతో రైతులకు మేలు**
**నిత్యం పర్యటనలతో జిల్లా కలెక్టర్ పడిన శ్రమకు ఫలితం**
**ఇప్పటికే 60 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి**
**జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు**
**రైతుల ఖాతాల్లో 500 కోట్లు జమ**
**కలెక్టర్ ముందు చూపుతో రైతులకు తప్పిన తిప్పలు**
**కలెక్టర్ కు రైతులు కృతజ్ఞతలతో హర్షం**







**భువనగిరి, మే 21 (ప్రజాజ్యోతి)**ఆరుగాలం కష్టించి పండించిన పంటకు పకడ్బందీ ప్రణాళికలుతో ధాన్యం కొనుగోళ్లపై పట్టు సాధించి జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ళను ప్రణాళిక బద్దంగా చేపట్టడంతో పట్టు సాధించిందనే చెప్పవచ్చు. అందుకు ముఖ్య భూమిక పోషించింది యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముందు చూపు అనడంలో అతిశయోక్తి కాదేమో. ధాన్యం కొనుగోళ్లు అంటేనే కత్తి మీద సాము లాంటిది. అలాంటి ధాన్యం రాకను బట్టి ముందుగా అంచనా వేయడం, ముందస్తు ప్రణాళికలు చేపట్టటం ఒక ఎత్తు అయితే, ప్రణాళిక పరంగా ముందుకు సాగుతున్న అప్పుడప్పుడు వరునడు కరుణించకపోతే అన్నదాత అతలాకుతలమైపోతాడని వేరే చెప్పక్కర్లేదు. అన్నదాత శ్రమ వృధా కాకముందేఆరుగాలం కష్టం కళ్ళముందే కన్నీరు పెట్టించక ముందే అధికార యంత్రాంగాన్ని ప్రణాళిక బద్ధంగా నడిపించడంలో జిల్లా కలెక్టర్ పడిన శ్రమ అంతా ఇంతా కాదు. కంటి మీద కునుకు లేకుండా నిత్యం పర్యటనలు చేస్తూ రోజువారి నివేదికలు తెప్పించుకుంటూ లోటుపాట్లను సవరించుకుంటూ అధికారులను క్షేత్రస్థాయిలో పరుగు పెట్టిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించి విజయవంతం చేస్తుండడంతో రైతాంగ కుటుంబాలలో ఆనందం అంతా ఇంతా కాదు. అన్నదాతలు పండించే పంట కు మద్దతు ధర ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు భుజస్కంధాన వేసుకోవడంలో యాదగిరి జిల్లా ముందంజలో నిలిచింది. రైతన్నకు అండగా నేనున్నానంటూ రేయంబవళ్ళు కంటికి రెప్పలా కాపాడుతూ తేమ శాతం రాగానే కొనుగోలు చేస్తూ అదే రోజు రవాణా చేపడుతూ రైతు ఖాతాల్లో సొమ్ము జమ అయ్యే వరకు నిర్విరామ కృషి చేసిన ఘనత యాదాద్రి భువనగిరికె దక్కింది. ఒకవైపు జిల్లా పాలకులు ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి సమర్థవంతంగా నడిపించేందుకు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించారు. నిత్యం నిర్వహణ కేంద్రం కొనుగోళ్ల పనితీరు తెలుసుకోవడంతో ఆయా కేంద్రాలను సందర్శిస్తూ అధికారులకు సిబ్బందికి సూచనలు సలహాలు అందిస్తూ ముందుకు నడిపించారు. లారీల కొరత ఉండడంతో టాస్క్ ఫోర్స్ సహకారంతో హైవే పై వెళ్లే ఇతర ఖాళీ వాహనాలను సైతం మళ్లించి ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకున్నారంటే రైతన్న పై చూపిన శ్రద్ధ అంతా ఇంతా కాదు. ప్రస్తుతం జిల్లాలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయగా మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోళ్లు వేగవంతం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 500 కోట్లు జమ చేశారు. ఇంకను 40 నుండి 50 కోట్లు మాత్రమే జమచేయాల్సి ఉంది. అన్నమాటకు కట్టుబడే విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా సొమ్ము రైతు ఖాతాలో జమ చేసేలా కొనుగోలు కేంద్రాల సిబ్బందికి శిక్షణ తోపాటు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులందరూ ధాన్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ధైర్యం చెప్పారు. రైతన్నలకు ధాన్యం నాణ్యత పై ప్యాడిక్లీనర్లు అవసరం ఉన్నదని కలెక్టర్ దృష్టికి రావడంతో అత్యవసర యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి కేంద్రాలకు అందించడంతోరైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. ఐకెపి , పిఎసిఎస్, ఎఫ్.పి.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజు సందర్శిం చి నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా లేకపోవడ ంతో అధికారులను సిబ్బందిని అదనంగా నియమించాలని హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని, అవసరమైనచోట 30 మంది ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లలను వేగవంతం చేస్తున్నారు. అకాల వర్ా్షలు పడుతున్నాయని రైతులు అధర్యపడవద్దని, ధైర్యం కోల్పోరాదని, ధాన్యం తడిసిపోకుండా పట్టాలు కాని, టార్పాలిన్లు కాని ఏర్పాటు చేసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలకు తడిసినా, ఆరబెట్టుకోవాలని, ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని, చివరి ధాన్యం గింజ వరకు కొనుగోళ్లు నిర్వహిస్తామని, అధికార యంత్రాంగం మీ వెంటే ఉండి నిర్విరామంగా కృషిచేస్తుందని రైతులకు కలెక్టర్ చెప్పడంతో రైతుల్లో ధైర్యం వచ్చింది. దాంతో రైతన్నలు ధాన్యం నాణ్యతపై దృష్టి పెట్టి కొనుగోళ్లకు సహకరించడంతో ధాన్యం ప్రశాంతంగా సజావుగా కొనసాగుతున్నాయి. అందుకు రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ



**తుంగతుర్తి, మే 21,(ప్రజా జ్యోతి):** ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నవభారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, కంప్యూటర్, టెలికాం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని గ్రామ గ్రామానికి టెలిఫోన్ సదుపాయం, పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, రామాలయం చైర్మన్ ఎలగందల సంజీవ, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, మాచర్ల అనిల్ క్యాస్ట్రో, వీరబోయిన గంగరాజు యాదవ్, అక్కనపల్లి నరేష్, కరీం, కటకం వెంకటేశ్వర్లు, కుంచాల ప్రవీణ్ రెడ్డి, కొండగడుపుల ప్రవీణ్, వీరబోయిన రాములు, యాదయ్య, నాగయ్య, అక్కెనపల్లి రాములు, ఉప్పుల శ్రీను, మస్తాన్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం పాట వాయిదా: ఎక్సైజ్ సీఐ రజిత

**తుంగతుర్తి, మే 21,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తిలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 22న సర్కిల్ పరిధిలోని సారాయి కేసులో పట్టుబడి స్వాధీనం చేసుకున్న వాహనాలకు నిర్వహించే వేలం పాట కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజులపాటు తుఫాన్ తో కూడిన వర్షం వస్తున్నందున తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు, తదుపరి వేలంపాట తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.



## పిడుగుపాటు 34 మేకల మృత్యువాత



**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):** బంగాళాఖాతంలో ఆవర్తనం నేపథ్యంలో బుధవారం కోదాడ, పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది. విషాదకరంగా కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెంలో రైతు బడుగుల లక్ష్మణ్ యాదవ్ తన 40 మేకలను మేపేందుకు సమీపంలోని పొలానికి వెళ్లాడు. అకస్మాత్తుగా పిడుగు పడడంతో 34మేకలు మృతి చెందాయి. లక్షలాది రూపాయలు నష్టపోయానని, 6 మేకలు బతికాయి అని తనకు న్యాయం చేయాలని లక్ష్మణ్ ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**పాలక వీడు, మే 21( ప్రజా జ్యోతి ):** మాజీప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా, బుధవారం రోజు న పా లకవీడు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి, మండల కా ంగ్రెస్ పార్టీ అధ్వర్య ంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన దేశానికి చేసిన సేవ లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బా రావు,మాజీఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోట్ మోతిలాల్ నాయ క్, కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి,నరసింహ రావు,ఎలంచెర్వు బాల్ రెడ్డి, మీ సాల ఉపేందర్,నీమా నాయక్,మొహ మ్మద్ ఖాసిం,సందీప్ , సుబ్బు గౌడ్, బుడిగే సైదు లు,శ్రీను,బుర్రి వెంకయ్య, జార్జి చంద్రయ్య, సురేష్,గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ

**భువనగిరి,మే 21 (ప్రజాజ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా,పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వర్గీయ,రాజీవ్,గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు భారత దేశానికి ఎనలేని సేవలు అందించారని ఐటి రంగానికి పునాదులు వేశారని,గ్రామ పంచాయ తీలను పటిష్టం చేశారని గుర్తు చేశారు. అదే విధంగా యువత ను రాజకీయాల్లో ప్రోత్సహించి న ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అలాగే దేశాన్ని ముందుకు తీసుకువెళ్లి అభివృద్ధి పరచడంలో తండ్రి బాటలోనే కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ నడవడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎండి అవేస్ చిస్తీ,నాజిమాసలావుద్దీన్,బర్రె జహంగీర్,అతహర్,మజహర్, పడిగేలా ప్రదీప్,బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా నుండి 11376 జనరల్, 1578 ఒకేషనల్, మొత్తం 12954 మంది పరీక్షలకు హాజరు**

**ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు**

**ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహణ**

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ వెల్లడి**

**నల్గొండ మే 21 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు జిల్లా నుండి 11376 మంది సాధారణ విద్యార్థులు, 1578 మంది ఒకేషనల్ విద్యార్థులు, మొత్తం 12954 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలుఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని, పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని, 27న కెమిస్ట్రీ పేపర్ 1, కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్, జాగ్రఫీ పేపర్ వన్, మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల సీజ్

**హాలియా,మే21 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ అనుమతి లేకుండా అడ్మిషన్లు చేపడుతున్న హాలియా పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆఫీస్ రూమ్ ను అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి బుధవారం సీజ్ చేసినట్టు తెలిపారు. అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. నేటి నుంచి పాఠశాల కార్యాలయం తెరిచిన గ్రామాలలో ప్రచారం నిర్వహించిన చట్టరీత్యా చర్యలు తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాతే పాఠశాల యొక్క కార్యకలాపాలు కొనసాగించాల్సిందిగా సిబ్బంది కి సూచించారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు**

**- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్**



**భూదాన్ పోచంపల్లి, మే 21 (ప్రజాజ్యోతి)** ఈ దేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని యువ జన కాంగ్రెస్ అధ్య క్షులు గ్యార సందీప్ కొనియాడారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్ ఆధ్వర్యంలో దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ ఉపాధ్యక్షులు వంగూరి పాండు నాయకులు మోటె రాజు కుక్క కుమార్ మోట మహేష్ ప్రెసిడెంట్ కుక్క అరుణ్, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయసూర్య అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వరకాల భాను యూత్ కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రటరీలు పెంట నవీన్ మహేష్ భాను చేరాల మహేష్ వంశీ సన్నీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నది జలాల పంపకాలలో.. తెలంగాణ కి అన్యాయం

**-కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం**

**-గత పాలకుల తీరుతో పదేళ్లు తెలంగాణ కి అన్యాయం జరిగింది**

**-మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా 71000 ఎకరాలకి సాగు నీరు**

**-ఇరిగేషన్ స్కీం లలో భూ సేకరణచెసిన వెంటనే నష్ట పరిహారం**

**-చింతలపాలేం మండలం లో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి భూ సేకరణ జులై నాటికి పూర్తి చేయాలి**

**-ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కి ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకం గా నామ కరణం**

**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్ మే 21 (ప్రజా జ్యోతి)** గత ప్రభుత్వం నది జలాల పంపకాలలో తెలంగాణ కి అన్యాయం చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజలి సిమెంట్ ఆడిటోరియం లో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,ముక్త్యాల బ్రాంచ్ కెనాల్,నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. తెలుగురాష్ట్రాలకి 811 టి యమ్ సి లు కేటాయించగా 512 టి యమ్ సి(66%) లు ఆంధ్రకి 299 టి యమ్ సి లు (34%) తెలంగాణ కి అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందంపై గత పాలకులు ఒప్పుకొని తెలంగాణకి తీవ్ర అన్యాయం చేసారని మన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిగా నేను నిపుణులు, న్యాయ కోవిద్దుల సలహాలు తీసుకొని కృష్ణ జలాల పంపకం లో 70 % తెలంగాణకి తీసుకొచ్చేలా కేసు రిఓపెన్ చేపించి ట్రేబ్యునల్ కి ఇరిగేషన్ మంత్రిగా స్వయంగా హాజరై వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి కి కృష్ణ జలాలలో నీరు కేటాయించకపోయినా గత ప్రభుత్వం నిషబ్దంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 38,000 కోట్లతో తుమ్మడి హట్టి వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవ్వెళ్ల ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టగా దానిని రద్దు చేసి మెడిగడ్డ పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేస్తూ లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని అవే నిదులతో కృష్ణ నది పై భీమా, నెత్తంపాడు, కోయిల సాగర్, కల్వకుర్తి, డిండి, ఎస్ ఎల్ బి సి టన్నెల్ అలాగే గోదావరి పై దేవదుల, సీతారామ ప్రాజెక్టు లు పూర్తి అయ్యేవని మంత్రి తెలిపారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008 లో పనులు మొదలు పెట్టి 2012 లో పూర్తి చేసి రైతులకి సాగునీరు అందజేసామని 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని మరల మన ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల, కిష్టపురం, తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూమికింద వేసిన పైపులు కి కుడా రైతులకి నష్ట పరిహారం ఇచ్చామని తెలిపారు. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకి ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం గా నామకారణం చేయటం జరిగిందని ఈ స్కీం ద్వారా 1450 కోట్ల రూపాయలతో మఠంపల్లి మండలంలో 20500 ఎకరాలు,మేళ్లచెర్వు మండలంలో 15800 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16700 ఎకరాలు మొత్తం 53000 ఎకరాలు సాగు లోకి తీసుకొని రావటం జరుగుతుందని 2026 ఆగస్టు నాటికో పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నాగార్జున సాగర్ లో నీరు లేకపోయినా కృష్ణ నది నుండి నీరు ముక్త్యాల కాల్వలో నీరు ఎత్తిపోసి రైతులకి సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 394 కోట్ల రూపాయలతో మేళ్లచెర్వు, కోదాడ, హుజూర్ నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకి చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని 2026 మే నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ మూడు స్కీం ల్ ద్వారా 71000 ఎకరాలు సాగులోకి రావటం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇరిగేషన్ పథకాలకి సంబంధించి భూ సేకరణ చేస్తే రైతు కి న్యాయ బద్ధంగా వెంటనే నష్ట పరిహారం అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి సంబంధించి భూ సేకరణకి రైతులు సహకరించాలని, స్థానిక ప్రజా ప్రతి నిధులు కుడా ప్రజలకి తెలియజేయాలనీ సూచించారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు పూర్తి చేయాలనీ కలెక్టర్ ని, ఆర్థివో లకి తెలిపారు. ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియజేయాలనీ సూచించారుతదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి సంబంధించిన రైతుల నుండి భూ సేకరణ పనులు పూర్తి చేసి , నష్టపరిహారం అందజేసి ఇరిగెషన్ అధికారులకు అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థివో శ్రీనివాసులు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ లు చారి, హరి కిషోర్, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**నాగారం మే 21 ప్రజా జ్యోతి.** భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు బుధవారం నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి ఎనలేని సేవ చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండే అంజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం జాజుల వీరయ్య కొండ మల్లేష్ ఎలమ కంటి సోమయ్య బండ గొర్ల జనార్ధన్ న్ మంగదుడ్ల దశరథ ఎర్ర యాదగిరి బుక్క శ్రీను భయ్యం వెంకన్న బోయిని లింగమల్లు గద్దల సైదులు చిప్పలపల్లి సోమయ్య కొలిపాక సాయికుమార్ సలీం జాన్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లా విప్లవోద్యమ అగ్ర శిఖరం కామ్రేడ్ జెన్ను భాయ్

## -సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు



**మునగాల మే 21 (ప్రజా జ్యోతి):-** రాజ్యం, శత్రుదాడులను ఎదుర్కొంటూనే అంతర్గతంగా అనారోగ్య సమస్యలతో ఒక యుద్ధమే చేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమానికి అగ్రభాగాన ఉంచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ జెన్ను సార్(జలగం జనార్ధన్) అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి డి రవి అన్నారు. మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ జెన్ను (జలగం జనార్ధన్) నాలుగో వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి డి రవి లు మాట్లాడుతూ జలగం జనార్ధన్ పేద ప్రజల పక్షాన పోరాడి అండదండగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. పార్టీ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ విప్లవోద్యమాన్ని ముందుకు నడిపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తను అనారోగ్యంతో బాధపడుతూ విప్లవ ఉద్యమాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన వారు జెన్ను సార్. అనారోగ్య బాధలను తనలోనే దాచుకొని కార్యకర్తల ఎదుట చాలా చురుకుగా, ముసిముసి నవ్వులతో ఉత్సాహంగా మాట్లాడేవాడు. గ్రామంలో విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా చదువు లేని జీతగాళ్లకు రాత్రి బడులు పెట్టి చదువు నేర్పాడు. దీన్ని జీర్ణించుకోలేని భూస్వాములు, పటేళ్లు, పెత్తందారులు జరిపిన అనేక అవమానాలకు, దాడులకు గురయ్యాడు. చివరికి తనకు ఆధారంగా ఉన్న పూరి గుడిసెను సైతం తగలపెట్టారు. ఈ దాడులకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. దానితో శత్రువు అతనిని హతమార్చాలని అనేక కుట్రలు, కుతంత్రాలు కొనసాగిన వీటిని తిప్పి కొట్టడానికి వృత్తి విప్లవకారుడుగా భాగస్వామ్యం కావడం ఒక్కటే మార్గంగా భావించి 1982లో పూర్తి కాలం కార్యకర్తగా విప్లవోద్యమంలో అడుగు పెట్టాడు అని అన్నారు. విప్లవోద్యమంలోకి అడుగుపెట్టిన జానకి రాములు కు పార్టీ పెట్టిన పేరు జనార్ధన్, ప్రజలు పిలిచే పేరు జెన్ను భాయ్, మేధావులు, విద్యార్థులు జెన్ను సార్ అని పిలిచేవారు అని అన్నారు. కార్యకర్తలకు, క్యాడర్కు ఎంతో ధైర్యాన్ని, చైతన్యాన్ని అందించాడు. 14 సంవత్సరాలు రహస్య జీవితం గడిపి పార్టీ నిర్ణయాలను తూచ తప్పకుండా అమలు చేసేవాడు అని కొనియాడారు. నిజాయితీ, నిబద్ధత, ఉక్కు క్రమశిక్షణకు పెట్టింది పేరు జెన్ను. పార్టీ కోసం కష్టపడి పనిచేసే అనేకమంది పూర్తి కాల కార్యకర్తల భుజం తట్టి నడిపించేవాడు, అందుకే కాబోలు జెన్నుభాయ్ నాయకత్వం వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా, ప్రధానంగా సూర్యాపేట ఉద్యమం ఇంకా సజీవంగా, బలంగా ఉంది అని అన్నారు. జెన్ను సార్ అమరుడై నేటికీ నాలుగేళ్లు గడుస్తున్నా తన జ్ఞాపకాలు, అందించిన చైతన్య పోరాట స్ఫూర్తి నీడలా మమ్మల్ని అంటిపెట్టుకుని, తను కలలు కన్నా రాజ్యం కోసం, పీడిత జన విముక్తి కోసం, నిరంతరం మా వెన్నుతట్టి నడిపిస్తూనే, మీ ఆశయాల సాధనకు పునరంకితం అవుతూనే, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో, మీరందించిన పోరాట స్ఫూర్తితో, విశ్వం ఉన్నంత వరకు ఉద్యమిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు యల్లావుల సైదులు, గ్రామ నాయకులు దరవత్ సైదా, వీరబోయిన బాలయ్య, వట్టేపు కోటయ్య, పొన్నం బ్రహ్మం, శివ, కోటయ్య, నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల నవీన్, మాశేటి అంజయ్య, శ్రీరాములు, పివైఎల్ నాయకులు వల్లపుదాసు నరేష్, మేకల కనకరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



**నాంపల్లి, మే,21(ప్రజాజ్యోతి):** ముందస్తు అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ అన్నారు. బుధవారం ఎంఐఎం నాయకులు హాసద్ ఉద్దీన్ ఓవైసి వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలని సంఘటితం చేయడానికి నల్లగొండ పట్టణానికి విచ్చేస్తున్నారు. ఎక్కడ అడ్డుకుంటారో అనే ఉద్దేశంతో బీజేపీ నాయకులని నాంపల్లి పోలీసులు ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయినా వారిలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు పంగ ఈశ్వర్, పొలగోని నాగరాజు తదితరులు ఉన్నారు.

# రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి,మే 21 (ప్రజాజ్యోతి)** ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమం తరావు,సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరి పట్టణంలోని పరీక్ష జరగబోయే వెన్నెల కాలేజీలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటిఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగు నీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకుఅవకాశం ఇవ్వకుండా ,పక్కాగా ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు జరిపించా లన్నారు. కలెక్టర్ వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. తహసీల్దార్ జగన్మో హన్ ప్రసాద్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** కనగల్ మండలం తేలకంటి గూడెం లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులు వర్షాకాలంలోపు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె తేలకంటి గూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఈ సంవత్సరం జనవరి 26 న కనగల్ మండలం, తేలకంటి గూడెం లోని ఇండ్లు లేని 107 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందులో 71 ఇండ్లు గ్రౌండ్ కాగా, ప్రస్తుతం 48 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో, రెండు రూఫ్ స్థాయిలో ఉన్నాయి. 44 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు బిల్లుల చెల్లింపులు చేయడం జరిగింది. ఇండ్లను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన అన్ని ఇండ్ల నిర్మాణాలన్నింటిని వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ సంవత్సరాలనుండి గుడిసెల్లో జీవిస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా, ఇంత త్వరగా ఇండ్లు కట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకుగాను వారు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.



# ఏం ఆస్పత్రిలో మోరాయించిన కంప్యూటర్లు



**బీబీనగర్,మే 21** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోనిబీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ లో సాంకేతిక సమస్యలతో రోగులు ఇబ్బందులకు గురవు తున్నారు. సకాలంలో కంప్యూటర్ ఓపి రిజిస్ట్రేషన్లు, పనిచేయక చాల మంది రోగులు, ఎమర్జెన్సీ భాదితులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారని ఇట్టి సమస్యలు మళ్ళీ పునరావతం కాకుండా చూడాలని మేకల బాలు యాదవ్ అధికారులను కోరారు.

# బోధన నైపుణ్యం మార్చుకోవాలి

**నాంపల్లి, మే,21(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు విజ్ఞానవంతులు అవుతారనే నమ్మకాన్ని కల్పించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని మండల ఎంఈఓ మల్లికార్జునరావు, ముష్టిపల్లి హైస్కూల్ జిహెచ్ఎం మునగాల శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించబడుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడినారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు వివరించినప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయని అన్నారు. మారుతున్న పరిస్థితుల కనుగుణంగా బోధన నైపుణ్యాన్ని కూడా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో జ్ఞాన నిర్మాణం జరిగినప్పుడే ప్రజలకు భరోసా ఏర్పడుతుందని అందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఉన్నారు.



# కత్తి ఉపేందర్ మాదిగకు దళితరత్న అవార్డు ప్రధానం



**పెన్ పహాడ్ మండలం మే 21(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కత్తి ఉపేందర్ మాదిగకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 2025 వ సంవత్సరం మహనీయుల ఉత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఇటుక రాజు మాదిగ నాయకత్వంలో బాబు జగ్జీవన్ రావ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆ ఇద్దరు మహనీయుల దృక్పథానికి అంకితమై షెడ్యూల్డ్ కులాల తెగల షెడ్యూల్ అభ్యున్నతి కోసం సూర్యాపేట జిల్లా పెన్పహాడ్ మండలం దూపాడు గ్రామానికి చెందిన టి ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ కు మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా సికింద్రాబాద్ లోని క్లాసికల్ ఫంక్షన్ హాల్ లో దళిత రత్న అవార్డును ప్రధానం చేయడం జరిగింది అవార్డు గ్రహీత కత్తి ఉపేందర్ మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ అడుగుజాడల్లో నడుస్తూ అణగారిన ప్రజలకు సేవ చేస్తూ వారి హక్కుల పోరాటంలో ముందు ఉంటానని అణగారిన ప్రజల బాధ్యత నాపై ఈ అవార్డుతో పెరిగిందని నా మాదిగ జాతి పోరాటంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్ను కనకరాజు మాదిగ ముంజల విజయ్ మాదిగ మహిళా నాయకురాలు మేరీ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# దేశానికి రాజీవ్ గాంధీ సేవలు స్ఫూర్తిదాయకం



**మిర్యాలగూడ,మే 21, ( ప్రజాజ్యోతి ):** భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ భవన్ లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి, రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని, రాజీవ్ సేవలు చిరస్మరణీయమని, స్ఫూర్తిదాయకమని రాజీవ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, స్కైలాబ్ నాయక్, మహబూబ్ అలీ, పైడిమరి నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ సలీం, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, మండల అధ్యక్షులువ ాలికాం తారెడ్డి ,బసవయ్య ,ఆరిప్, సురేందర్ రెడ్డి, కృపయ్య, దేశిడి శేఖర్ రెడ్డి, అజారు ద్దీన్,పోలగాని వెంకటేష్ గౌడ్, చాంద్ పాషా, బంటు లక్ష్మీనారాయణ, రవి నాయక్,నారాయణ, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# టిజి ఆర్ జెసి ఫలితాలలో జయ ప్రభంజనం



**కోదాడ టౌన్, మే 21 (ప్రజా జ్యోతి):** టిజి ఆర్ జె సి ఫలితాలలో జయ పాఠశాల ప్రభంజనం సృష్టించింది అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని నీ అభినందిస్తూ మాట్లాడారు. ఈ నెల 10న తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టీజీ ఆర్ జె సి పరీక్షలో కోదాడ జయ పాఠశాలకు చెందిన ఇఫ్రా తస్నీమ్ రాష్ట్ర స్థాయిలో 150 మార్కులకు గాను 138 మార్కులు సాధించి 4వ ర్యాంకు సాధించింది. ఈ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాలోని 301 కేంద్రాలలో నిర్వహించారు. ఇంతటి ఘనత సాధించిన తమ విద్యార్థిని విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని , తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకోసం నాగార్జునసాగర్ లో స్థల పరిశీలన

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**-పెద్దవూరలో అభివృద్ధి పనులను తనిఖీ**

**-నాగార్జునసాగర్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన**



**నిడమనూరు,మే 21(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజురైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. పెద్దవూర మండలం చలకుర్తిలోని ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి) ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్ , తాగునీరు,విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ,మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రం లో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి ,ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## రైతన్నా ఈ కష్టం ఎవరికీ రాకూడదన్న..

# ఆరుగాలం పంట వర్షార్పాణం

**తుంగతుర్తి, మే 21, (ప్రజా జ్యోతి):** ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్ముకునే సమయంలో వరుణుడి ప్రతాపంతో వర్షార్పణం అయిపోయింది. తుంగతుర్తి మండలంలో బుధవారం ఉదయం నుండి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వరి ధాన్యం కొట్టుకు పోగ, కాంటాలు వేసిన బస్తాలు మిల్లులకు పోకుండా ఐకెపి కేంద్రాల్లోనే పేరుకుపోవడంతో వర్షానికి తడిసి రైతన్నను ఇబ్బందులకు గురి చేసింది. దీంతో రైతన్న తల పట్టుకొని బోరుమంటున్నాడు. ఎండనక, వాననక ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చి అమ్ముకుందామనే సమయంలో వరుణుడి ప్రతాపంతో రైతు కుదేలు అయిపోయాడు. కొట్టుకుపోయిన వరి ధాన్యాన్ని కుప్పలు చేసే ప్రయత్నంలో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన కాంటాలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.







# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**చిలుకూరు మే 21 (ప్రజా జ్యోతి):** చిలుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. భారత దేశ మాజీ ప్రధాని ఆధునిక భారతానికి పునాదులు వేసిన, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం ప్రధానిగా సేవలు చేసిన రాజీవ్ గాంధీ సేవలను కొనియాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సొంధుమియా ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు రైతు సంగం నాయకులు అల్సకాని వెంకటయ్య, మాజీ సర్పంచ్ కె. వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, సైది రెడ్డి,పొందూరి రమేష్, బిక్షం శంబీ రెడ్డి, వీరబాబు, నాగయ్య మరియు మండల యూత్ ఉపాధ్యక్షుడు మణికంత, చిరంజీవి,రఫీ,రహీం,నరేష్ పాల్గొన్నారు.



# గత పాలకుల తీరుతో తెలంగాణ కు అన్యాయం

**- ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మూడు ఎత్తిపోతల పథకాల ద్వారా 71000 ఎకరాలకి సాగు నీరు**

**రైతులకు భూ సేకరణ చెసిన వెంటనే నష్ట పరిహారం**

**ఎత్తిపోతల పథకాల భూ సేకరణ జులై నాటికి పూర్తి చేయాలి**

**ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కు ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకంగా నామకరణం**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**చింతలపాలెం మే 21 (ప్రజా జ్యోతి)** : కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం అంజలి సిమెంట్ ఆడిటోరియం లో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలకి 811 టి యమ్ సి లు కేటాయించగా 512 టి యమ్ సి(66%) లు ఆంధ్రకి 299 టి యమ్ సి లు (34%) తెలంగాణ కి అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందం పై గత పాలకులు ఒప్పుకొని తెలంగాణకి తీవ్ర అన్యాయం చేసారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిగా నిపుణులు, న్యాయ కోవిదుల సలహాలు తీసుకొని కృష్ణ జలాల పంపకం లో 70% తెలంగాణ కు తీసుకొచ్చేలా కేసు రీ ఓ పెన్ చేపించి ట్రిబ్యునల్ కి ఇరిగేషన్ మంత్రిగా స్వయంగా హాజరై వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. పాలమూరు –రంగారెడ్డి కి కృష్ణ జలాలలో నీరు కేటాయించకపోయినా గత ప్రభుత్వం నిశబ్దంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008 లో పనులు మొదలు పెట్టి 2012 లో పూర్తి చేసి రైతులకి సాగునీరు అందజేసామని 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని మళ్ళీ మన ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల, కిష్టపురం, తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూమి కింద వేసిన పైపులు కి కుడా రైతులకి నష్ట పరిహారం ఇచ్చామని తెలిపారు. %ఎ%ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం గా నామకరణం చేయటం జరిగిందని ఈ స్కీం ద్వారా 1450 కోట్ల రూపాయలతో మఠంపల్లి మండలంలో 20,500 ఎకరాలు,మేళ్ళచెర్వు మండలంలో 15800 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16700 ఎకరాలు మొత్తం 53000 ఎకరాలు సాగు లోకి తీసుకొని రావటం జరుగుతుందని. 2026 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నాగార్జున సాగర్ లో నీరు లేకపోయినా కృష్ణ నది నుండి నీరు ముక్త్యాల కాల్వలో నీరు ఎత్తి పోసి రైతులకి సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 394 కోట్ల రూపాయలతో మేళ్ళచెర్వు, కోదాడ, హుజూర్ నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకు చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని 2026 మే నాటికి పూర్తి చేసి అందుబాటులో కి తేవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ మూడు స్కీం ల ద్వారా 71000 ఎకరాలు సాగులోకి రావటం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇరిగేషన్ పథకాలకు సంబంధించి భూ సేకరణ చేస్తే రైతు కి న్యాయ బద్ధంగా వెంటనే నష్ట పరిహారం అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి సంబంధించి భూ సేకరణకు రైతులు సహకరించాలని, స్థానిక ప్రజా ప్రతి నిధులు కుడా ప్రజలకి తెలియజేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు పూర్తి చేయాలనీ కలెక్టర్ ను, ఆర్డీవో లకు తెలిపారు. ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్ లకు మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియజేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి సంబంధించిన రైతుల నుండి భూ సేకరణ పనులు పూర్తి చేసి, నష్టపరిహారం అందజేసి ఇరిగేషన్ అధికారులకు అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ లు చారి, హరి కిషోర్, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతోనే దిగుబడి- కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు



**నిడమనూరు, మే 21(ప్రజాజ్యోతి):** నాణ్యమైన విత్తనాలతో మెరుగైనదిగుబడి సాధించవచ్చని కంపసాగర్ శాస్త్రవేత్త ,పరిశోధన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. బుధవారం గుంటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' నిడమనూరు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు రైతులు మేలైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చని, విత్తన ఎంపికలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వరంగ సంస్థలు విక్రయించే విత్తనాల వైపు మొగ్గు చూపాలన్నారు. విత్తన ఎంపికతోపాటు, రసాయన ఎరువుల వాడకం తగ్గించుకొని సాగు వ్యయం తగ్గించుకోని, అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థలో, కంపాసాగర్ విత్తనాభివృద్ధి సంస్థలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీజీ విత్తనాభివృద్ధి సంస్థ శాస్త్రవేత్తలు చంద్రశేఖర్,రాములమ్మ లు మాట్లాడుతూ విత్తనాభివృద్ధి సంస్థ రైతుల భాగస్వామ్యంతో, పాటు నందిపాడు వ్యవసాయ క్షేత్రంలో సాగు చేసిన వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. నిడమనూరు సహకార సంఘం విక్రయ కేంద్రం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో బత్తాయి,కురగాయలు,సాగు నీటి వినియోగం తక్కువగా ఉండే పెసర్లు, కందులు, ఇతర రకాల పంటల సాగు మెళకువలు వివరించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి పౌరు డికి ఆధార్ ఎలానో... ప్రతి సాగు క్షేత్రానికి భూ భారతి తప్పనిసరి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ విత్తనాభివృద్ధి సంస్థ అధికారి రాంబాబు,మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మార్కెట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్, పంచాయతీ కార్య దర్శి , తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి ఇంటిని తగలబెట్టిన ఆందోళనకారులు

**చండూరు మే 21 (ప్రజా జ్యోతి)**పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్ లో హింస చెలరేగింది. సింధ్ ప్రావిన్స్ హెూ ం మంత్రి జియా ఉల్ హసన్ ఇంటిపై ఆందోళనకారులు దాడులు చేశారు. ఈ క్రమంలో ఏకంగా ఆయన ఇంటినే తగులబెట్టారు. హెూం మంత్రి ఇంటిపై దాడులను పోలీసులు అడ్డుకునే ప్ర యత్నం చేసినా విఫలమైంది. పోలీ సులపైనా ఆందోళనకారులు దాడికి దిగారు. సింధ్ ప్రావిన్స్ లో నీటి వివా దంలో ఆందోళనకారులు చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



**మునుగోడు: మే,21. (ప్రజా జ్యోతి )** .. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ గౌరవ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రం పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటీ నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, జిట్ట గోనియాదయ్య,ముచ్చపోతుల శీను, జితేందర్ రెడ్డి, అంజయ్య గౌడ్, భాస్కర్, వెంకన్న, ప్రభాకర్, రవి, మరియు చండూర్ మార్కెట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు షరతులు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలి -నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య



**నిడమనూరు,మే21(ప్రజాజ్యోతి):**లబ్ధిదారులకు షరతులు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ చౌకధరల దుకాణ డీలర్లతో నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నెలవారి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయమని ఆదేశించారు. అదేవిధంగా చనిపోయిన వారి పేర్లను తొలగించడానికి ఇవ్వవలసిందిగా సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలలో ,ప్రభుత్వ ఉద్యోగం పొందినవారు ఎవరైనా ఉంటే రేషన్ కార్డు కలిగి ఉన్నట్లయితే వారి పేర్లను వెంటనే తొలగించాలని సూచించడం జరిగింది. అదేవిధంగా ప్రతి కార్డు , లబ్ధిదారుడు యొక్క ఈ కేవైసీ పూర్తయ్యే విధంగా చూడవలసిందిగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీటీ సందీప్, ఆర్ఐ ,రేషన్ డీలర్లు అధ్యక్షుడు నాగేశ్వరరావు,సైదాచారీ,నాగయ్య, డీలర్లు సంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

## మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేయాలి

**–కొత్త గోదాం, మార్కెట్ యార్డ్ మరమ్మత్తులకి ప్రతిపాదనలు తయారు చేయండి**

**–మార్కెట్ యార్డ్ స్థలం అక్రమించకుండా పటిష్టమైన చర్యలు ఏర్పాటు**

**–రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్, మే 21 (ప్రజా జ్యోతి)**: మార్కెట్ అభివృద్ధికి మనమం దరం కృషి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన సేవలు అ ందజేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ కమిటీతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో కొత్త గోదాం నిర్మించుటకి అలాగే పాత గోదాం మరమ్మత్తులకి ప్రతి పాదనలు తయారు చేయాలని తెలిపారు. మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులకి ఆదేశించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డులని స్టడీ టూర్ చేయాలన్నారు. రైతులకి, సమాజానికి ఉపయోగపడే ఎ పనికైనా నాపూర్తి సహకారాం అందిస్తానని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డ్ స్థలం, సివిల్ సప్లై గోదాం స్థలం లు ఆక్రమణ కి గురి కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్, ఆర్డివో శ్రీనివాసులు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, అధికారులు, సిబ్బంది, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం.

**-నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పొంగిన వాగువంకలు**
**-తిరుమలగిరి (సాగర్) మండలంలోని బర్ల బంధం వాగు పొంగి ప్రవహిస్తున్నవేల**
**-రెండు గంటలపాటు వాహనాల రాకపోకలకు కలిగిన అంతరాయం**





**నిడమనూరు,మే 21(ప్రజాజ్యోతి):**నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షంతో రోడ్లు, కాలువలు పొంగిపోర్లీనాయి. బుధవారం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో కురిసిన వర్షానికి నియోజకవర్గంలోని నిడమానూరు,పెద్దవూర, తిరుమల గిరి (సాగర్), గుర్రంపోడు,త్రిపురారం, అనుముల మండలాల్లో పలు గ్రామాలలోని విధులు, రహదారులు, మురికి కాలువలలో చెత్త చెదారం చేరి నీటికూపంలాగేమయంగా మారాయి. మండల కేంద్రంలోని హాలియా డొక్కలబావి ప్రధాన రహదారి బర్లబంధం వాగు పొంగి పొర్లడంతో సుమారు రెండు గంటలపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి వీధులన్నీ జలమయంగా మారాయని పలువురు పేర్కొంటున్నారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలి...!

### -తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



**మిర్యాలగూడ, మే21, ( ప్రజాజ్యోతి ):**-అకాల వర్షం వలన నష్టపోయిన రైతులని ఆదుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు . బుధవారం స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణలో అనేక చోట్ల అకాల వర్షం రావటం జరిగింది, వర్షం వలన ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు తీసుకొని పోయి ఐకెపి కేంద్రాలలో పోసినారని, ఇప్పటికీ నెలరోజులు కావస్తున్నా కూడా ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు విషయంలో హమాలీలు లేరని, గోనే సంచులు దొరక లేదని, లారీలు లేవని కుంటి సాకుతో అధికారులు నిర్లక్ష్యం చేయటం వలన వర్షాలతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని వారన్నారు. భారీగా వచ్చిన వర్షం వలన రైతులు ధాన్యం వర్షపు నీటిలో కొట్టుక పోయినాయన్నారు. ఐకెపి కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం వలన ఐకెపి కేంద్రాల్లో ఉన్న రైతులు పూర్తిగా నష్టపోతున్నారని మరొకవైపు తడిసిన ధాన్యమని క్వింటాల్కు 5 నుంచి 10 కేజీల వరకు తరుగు తీసే ఆలోచన చేస్తున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన రైతుల నష్టపోవాల్సిన అవసరంలేదని తడిచిన ధాన్యానికి ఎలాంటి తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని వారన్నారు. నష్టపోయిన రోజులను అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## మే 22 అంగడీపేట బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవ వేడుకలు



**చండూర్ మే 21 (ప్రజా జ్యోతి):**నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. గురువారం అనగా 22 మే 2025 మధ్యాహ్నం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అనంతరం, మధ్యాహ్నం నుండి బోనాలు తీయనున్నారు. మరుసటిరోజు శుక్రవారం రోజు అనగా 23 మే 2025 విందు కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా బంధుమిత్రులతో సంతోషంగా గడపగలరు. ఈ పండుగను విజయవంతం చేయాలని కోరారు.

## టీయూడబ్ల్యూజే నియోజకవర్గ కమిటీ ఎన్నిక



**నకిరేకల్ మే 21 (ప్రజా జ్యోతి)** టీయూడబ్ల్యూజే 143 నకిరేకల్ నియోజకవర్గ నూతన కమిటీని నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఉండగ ోని జయశంకర్ గౌడ్, ప్రధాన కార ్యదర్శి వీరస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు మట్టయ్య,జిల్లా కార్యదర్శి మూడ వేణు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబంపాటి సతీష్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము యాదగిరి,ప్రధాన కార్యదర్శిగా శిరస్సు రమేష్, ఉపాధ్యక్షులుగా దేగటి శ్రీను,సోమ వెంకటరెడ్డి,ఒంటెపాక అంబేద్కర్, గౌరవ సలహాదారులుగా జిట్టా నరేష్, పొడిచేటి ప్రభాకర్ గంధమల్ల యల్ల య్య,వడ్లకొండ రామ సాయిలు,కార్యదర్శులుగా బొడిగే విజయ్ కుమార్,గు ండ్లపల్లి వెంకన్న,మునిగ లింగమలు,కదిర వీరేందర్, సంయుక్త కార్యదర్శిగా రేపాల రంగనాథ్ కార్యవర్గ సభ్యులుగా సింగం వెంకన్న,వంశీ దేశబోయిన సాయికుమార్, రామగిరి వెంక టేష్,వెంకటేష్, లను తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలి స్టుల సమస్యల పరిష్కారం కోసమై నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ఉంటూ మీ మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరగబోయే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకకి ప్రతి మండలం నుంచి మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల ్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం టీజేఎఫ్ రజతోత్సవ గోడపత్రిక ను ఆవిష్కరించారు.

# మఠంపల్లి మండలం ఊహించనంత అభివృద్ధి చేశాను

**మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి అభివృద్ధికి 2 కోట్ల రూపాయలు మంజూరు**
**ఎత్తి పోతల పథకం నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలి**
**బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని ప్రారంభించిన రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**మఠంపల్లి మే 21 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంను ఎవరు ఊహించనంతగా అభివృద్ధి చేసానని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ కి నేనే శంఖుస్థాపన చేసి నేనే ప్రారంభించటం ఇంత త్వరగా పూర్తి చేసి రైతులకి,ప్రజలకి మెరుగైన విద్యుత్ సేవలు అందించటం చాలా సంతోషం గా ఉందని తెలిపారు. మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి అభివృద్ధి కి,భక్తులకి మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకి 2 కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. మండలంలో 50 కోట్లతో మట్టపల్లి బ్రిడ్జి,80 కోట్లతో హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వరకు డబుల్ రోడ్, 3 కోట్లతో బక్కమంతులగూడెం నుండి అలిపురం వరకు రోడ్ ,10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు రోడ్,4 కోట్లతో చౌటపల్లి నుండి అలిపురం రోడ్,28 కోట్లతో అలింగాపురం నుండి అమరవరం వరకు రోడ్లు నిర్మించానని ఇలా ప్రజలకి మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు కి నిరంతరం కృషి చేస్తున్నాని తెలిపారు. ఎత్తిపోతల పథకం నిర్వహణలో రైతులు భాధ్యతగా భాగస్వాములు కావాలని తెలిపారు. ఎత్తి పోతల పథకం వద్ద ట్రాన్స్ ఫార్మర్ లు,కాపర్ వైర్లు దొంగలించటం జరుగుతుందని లబ్ధిదారులు భాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఎత్తి పోతల పథకాలకి ఎమైనా మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియపర్చి చేపించాలని సూచించారు. చెన్నాయిపాలెం సబ్ స్టేషన్ ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అలాగే మట్టపల్లి సబ్ స్టేషన్ ని వేరే ప్రదేశం కి మార్చుటకి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసులు,ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డిఈ వెంకట కృష్ణయ్య, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నాగ హర్షిత్ రెడ్డి పోలీసులు అక్రమంగా అరెస్టు




**మునుగోడు,,: మే 21(. ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నాగ హర్షిత్ రెడ్డి అక్రమంగా పోలీసు అరెస్ట్ చేసినందుకుగాను ఈరోజు మునుగోడు మండల పరిధిలో బిజెపి పార్టీ పెంబల జానయ్య గారి ఆధ్వర్యంలో ముందస్తు పోలిస్టేషన్ అరెస్టు చేయడంతో ముందస్తు అరెస్టుకు డిమాండ్ చేస్తూ తమ పార్టీ నాయకుడు ని త్వరగా విడుదల చేయాలని పెద్ద ఎత్తున పొలిటిషన్లో ధర్నా చేస్తూ హెచ్చరించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధికారి ప్రతినిధి మాధవన్ నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కర్ణాటక లింగయ్య, మండ మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, ఉపాధ్యక్షుడు కర్ణాటక స్వామి, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, బూత్ అధ్యక్షులు పెరమళ్ళ శ్రీరాములు, పోలే వెంకటేశ్వర్లు, బొజ్జరాములు, తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు



**చండూర్ మే 21 (ప్రజా జ్యోతి):** మంగళవారం రోజున మునుగోడు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయుట కొరకు ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, భువనగిరి పార్లమెంట్ అడాక్ సభ్యులు, చండూరు మండల టిడిపి అధ్యక్షులు ఎండి షరీఫ్, శ్రీపతి రామిరెడ్డి హాజరైనారు. మునుగోడు మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గమును ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఉద్భవించిన పార్టీ అనే రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలకు సముచితం మైనటువంటి పదవులు వస్తాయని అదేవిధంగా పార్టీకి పనిచేసిన వారికి గౌరవం ఉంటుందని తెలిపినారు. మునుగోడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా పనిచేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటైనటువంటి మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు వీరమల్ల అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు కుంభం సురేందర్ రెడ్డి, పులకరం బిక్షం, ప్రధాన కార్యదర్శి పందుల రాములు, కార్యనిర్వ కార్యదర్శి పొడపంగి సైదులు, మార్నేని అలెగ్జాండర్ ఆళ్ల రాజు, కార్యదర్శిలు బయ్య కిష్టయ్య, పందుల నరసింహ, ఎండి పాషా, కోశాధికారిగా నేలకుర్తి సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అదేవిధంగా మండల తెలియుత అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీశైలం, కార్యదర్శి పందుల సాయి, రైతు మండల అధ్యక్షులు ఇటుకలపాటి ఆరోగ్యంగా కార్యదర్శి బండ అంజి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదె ఊశయ్య, కార్యదర్శి సింగపంగ నరసింహ, మండల బీసీ సెల్ అధ్యక్షులు నగరగంటి అడవి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి సత్తయ్య, ఉకొండి అధ్యక్షులు ఎం స్వామి, కొంపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మండలంలోని వివిధ గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, భువనగిరి పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు యాట వెంకటేశం, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ కార్యదర్శి చిలువేరు రాజు, అల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హామీని నెరవేర్చిన ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం



**మోతె మే 22 (ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా మోతె మండలానికి పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించడం కోసం ఏర్పాటు చేస్తూ నిర్మాణం కొరకు 244 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసినందున మోతె మండల కేంద్రంలో మోతే మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాతృనాయక్, గడ్డి కుప్పల వీరారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఒక ఉపేందర్ రెడ్డి, మండల నాయకులు అయితే పోయిన వెంకన్న, బొడ్డు సాలయ్య, బొల్లం నారాయణ, పలు గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల ఆదేశం..తొలగించక తప్పదు - పోలీసులు

- 30 ఏళ్లుగా రోడ్లపై బతుకుతున్నాం... మాకడుపు కొట్టొద్దు
- చిరు వ్యాపారులు
- ట్రాఫిక్ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన పోలీసులు
- సాగర్ రోడ్ లో ఫుట్ పాత్ లపై డబ్బాలు తొలగింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు, వాగ్వివాదానికి దిగుతున్న చిరు వ్యాపారులు





**మిర్యాలగూడ, మే 21, ( ప్రజాజ్యోతి ):** పట్టణంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న ట్రాఫిక్ టికెట్లను తొలగించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసులు నడుం బిగించారు... ప్రధానంగా సాగర్ రోడ్లో ఫుడ్ పాతులపై ఉన్న తోపుడు బండ్లు డబ్బాలను తొలగించేందుకు సమాయత్తమయ్యారు... రోడ్డు విశాలంగా మారి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండటంతో పట్టణ ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతుండగా... ఏళ్ల తరబడి చిరు వ్యాపారాలని నమ్ముకుని బ్రతుకులు ఎలా తీస్తున్నామని, ఇప్పుడు తొలగిస్తే మాకేటి దిక్కంటూ చిరు వ్యాపారులు గగ్గోలు పెడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలో బుధవారం టూ టౌన్ సిఐ సోమ నరసయ్య, ఎస్సైలు రాంబాబు,నాగేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, సిబ్బంది సాగర్ రోడ్డులోని ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన తోపుడు బండ్లు, బడ్డీ కొట్లను తొలగించి వెనకకు జరిపించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. గత 30 సంవత్సరాలుగా రోడ్ల పైన చిరు వ్యాపారాలు చేసుకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు వ్యాపారాలను తొలగిస్తే తమ జీవనోపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న తాజా మాజీ కౌన్సిలర్లు జానీ పాషా, ఆలగడప గిరిధర్ లు ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా తోపుడుబండ్లను ఫుట్ పాత్ కిందికి జరిపి పెట్టుకుంటారని, కొంత సమయం ఇచ్చి



వెసులుబాటు కల్పించాలంటూ అధికారులను కోరారు. కాగా ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు అధికారులు,ఎమ్మెల్యే సహకారంతో ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్నామని, పరిస్థితి అర్థం చేసుకొని అందరూ అక్కడికి తరలి వెళ్లాలని పోలీసులు కోరారు. కాగా ఎన్నో ఏళ్లుగా ఉన్న ట్రాఫిక్ సమస్యలు తొలగి రోడ్లు విశాలంగా మారడంతో పట్టణ ప్రజలు పోలీస్ చర్యలను హర్షిస్తున్నారు. మరో పక్క ఆర్టీసీ డిపో షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాదారులు ఎదురుగా తమ షాపులకు అడ్డుగా తోపుడు బండ్లు డబ్బాకోట్లతో ఆక్రమించడం వలన తమ వ్యాపారాలకు అడ్డంకిగా మారిందని దుకాణదారులు ఆర్టీసీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేయటంతో వారు అక్కడికి చేరుకొని వాటిని తొలగించారు. ఈ సందర్భంగా కొందరు చిరు వ్యాపారులు ఆర్టీసీ సిబ్బందితో వాగ్వి వాదానికి దిగారు. తమ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి దుకాణాలు ఏర్పాటు చేయరాదు అంటూ ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు .కాగా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్లనే ఆక్రమణలు పెరిగాయని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సార్లు మా వడ్లు కొనండి!

- నిర్వాహకులకు డబ్బులు ఇస్తే కాంటాలు పెడుతున్నట్లు రైతుల ఆరోపణ
- కొనుగోలు కేంద్రంలో 25 రోజులు గడుస్తున్నా కాంటా పెట్టడంలేదని వడ్లతో పాటు తాను పెట్రోల్ పోసుకొని కాలబెట్టుకునేందుకు ప్రయత్నించిన రైతు
- గతంలో ఇదే గ్రామంలో ఇలాంటి ఘటన జరిగిన వైనం
- అన్నారం సొసైటీ కేంద్రంపై ఎమ్మెల్యే, కలెక్టర్ విచారణ చేపట్టాలని రైతుల డిమాండ్
- రైతులకు కౌన్సిలింగ్ చేసిన ఎస్ఐ క్రాంతి కుమార్



**తుంగతుర్తి, మే 21, (ప్రజా జ్యోతి):** ఎండనక..వాననక.. పురుగనక..పామనక భార్య పిల్లలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్న సొసైటీ నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడంతో ఆవేదనకు లోనై కష్టపడి పండించిన ధాన్యంపై పెట్రోల్ పోయడమే కాకుండా తనపై పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అన్నారం గ్రామానికి చెందిన ఉప్పుల వెంకన్న తన 6 ఎకరాలలో పొలంలో పండించిన సుమారు 115 క్వింటాళ్ల ధాన్యాన్ని నెల రోజుల కిందట స్థానికంగా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన రైతు ధాన్యం మాయిశ్చర్ వచ్చి రోజులు దాటినా కాంటా వేయడం లేదని, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు చెప్పినప్పటికీ ఫలితం లేకపోవడంతో మనోవేదనకు గురైన రైతు ధాన్యాన్ని తగలబెట్టేందుకు పెట్రోల్ తో ఐకేపీ కి వచ్చి ధాన్యంపై పెట్రోల్ పోయడమే కాకుండా తనపై పోసుకోవడానికి ప్రయత్నించే క్రమంలో తోటి రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితరైతు మాట్లాడుతూ... కష్టపడి పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే మద్దతు ధర వస్తుందని ఆశతో నెలరోజుల క్రితం ధాన్యాన్ని తీసుకురావడం జరిగిందని కానీ ఇక్కడ సొసైటీ నిర్వాహకుడు మహేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ డబ్బులు ఇస్తేనే కాంటాలు త్వరగా పెట్టిస్తానని లేదంటే నీ ఇష్టమని,తనకంటే వెనుకకు తెచ్చిన వారి కాంటాలు వేశాడని ఆరోపించాడు. గతంలో కూడా ఇదే గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఓ రైతు ఇదే విధంగా ఆవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎమ్మెల్యే ,సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్,జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా విచారణ జరిపి నిర్లక్ష్యంగా వివరించడమే కాకుండా అవినీతికి పాల్పడుతున్న సొసైటీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. ఇట్టి ఘటన సమాచారం మేరకు తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ తన సిబ్బందితో ఆ గ్రామానికి వెళ్లి బాధిత రైతు తో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి గాని మా దృష్టికి గాని తీసుకువస్తే అట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



# మల్టీపర్పస్ వర్కర్స్ కి భీమా...చెల్లింపుకు ఎమ్మెల్యే ధీమా...!

## ప్రతి ఏటా ప్రీమియం తానే చెల్లిస్తానంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ హామీ


## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు కృషి చేయాలి



**మిర్యాలగూడ, మే 21, ( ప్రజాజ్యోతి ):** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ల పాత్ర కీలకం వారి జీవితాలకు అండగా నిలిచే భీమా ప్రీమియం ను ప్రతి ఏటా తానే చెల్లిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )హామీ ఇచ్చారు. బుధవారం మండలంలోని యాద్గార్ పల్లి లో తడి,పొడి చెత్త సేకరణ, వర్మీ కంపోస్ట్ తయారి మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్తలను విడివిడిగా సేకరించాలని కోరారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయాలని అన్నారు. ప్రజలు కూడా తడి, పొడి చెత్త పై అవగాహన పెంచుకొని వాటిని వేరువేరుగా నిలువచేసి సిబ్బందికి అందజేయాలని కోరారు. సేకరించిన చెత్త నుండి వర్మి కంపోస్టును తయారు చేసే విధానంపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలన్నారు. తయారుచేసిన వర్మి కంపోస్టును రైతులకు విక్రయించడం ద్వారా, వారికి ఉపయోగకరంగా ఉండటమే కాకుండా పంచాయతీకి ఆర్ధికంగా వనరులు సమకూరుతాయని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని వర్మి కంపోస్ట్ విధానాన్ని నిరంతర ప్రక్రియగా చేపట్టాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్లు సకాలంలో జీతం రావడంలేదని ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ కు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. మల్టీపర్పస్ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక 470 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని నియోజకవర్గంలోని కార్మికులందరికీ బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ప్రీమియం తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో పారిశుధ్యం సమస్యలు పరిష్కరిస్తూ, పల్లెలను అందంగా తీర్చి దిద్దుతూ నియోజకవర్గం అభివృద్ధిలో తనతో పాటు భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులు మల్టీపర్పస్ వర్కర్లందరూ బాగా కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అందరిని వేడుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా కార్మికుల కొందరు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోగా, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మల్టీపర్పస్ సిబ్బందితో ప్రాణాల మీదికి తెచ్చే పనులు చేయించొద్దంటూ కార్యదర్శులను కోరారు. ఉత్తమ సర్వీస్ అందించిన పలువురు కార్మికులను శాలువాలతో సన్మానించారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులకు తన చేత్తో భోజనం కలిపి పెట్టడంతో కార్మికులు ఆనందంతో ఉద్వేగానికి గురై, ఆనంద భాష్పాలు రాల్చారు. తమ బాగోగుల గురించి ఇంతగా శ్రద్ధ తీసుకునే ప్రజాప్రతినిధిని ఇంతవరకు తమ జీవితంలో చూడలేదంటూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మిర్యాలగూడ దేవరకొండ డిఎల్పిఓ లు రాఘవరావు, శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ, అడవిదేవులపల్లి ఇంచార్జ్ ఎంపీడీవో రమేష్, ఎంపీఓలు మోసిన్ అలీ, శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మల్టీపర్పస్ కార్మికులు పాల్గొన్నారు.



# సిపిఐ మండల కార్యదర్శిగా చిలంచర్ల ప్రభాకర్ ఎన్నిక



**మునగాల మే 21 ప్రజా జ్యోతి): –**సిపిఐ మండల కార్యదర్శిగా చిల్లంచర్ల ప్రభాకర్ మరో మారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల మహాసభలో ఆయనను ఎన్నుకోవడం జరిగింది. ప్రభాకర్ వరుసగా నాలుగోసారి మండల కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేరువేరు ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తాను శక్తివంతం లేకుండా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి వరుసగా నాలుగు పర్యాయాలుగా కార్యదర్శిగాఎన్నుకున్నందుకు గాను పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహనీయుల ఆశయ సాధనల కోసం నిరంతరం కృషి... ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**అనంతగిరి, మే 21(ప్రజా జ్యోతి)** మహనీయుల ఆశయ సాధనల కోసం నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అమీనాబాద్ గ్రామంలో ప్రియతమ నేత భారతదేశ మాజి ప్రధాని ఆధునిక భారతదేశ నిర్మాణానికి బాటలు వేసిన మార్గదర్శి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపి చుండూరు వెంకటేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ పాచ్చా బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు, బోడపూడి సత్యనారాయణ, చిలకమూడి శ్రీనివాసరావు,రామినేని అప్పారావు, మీసాల లక్ష్మీనారాయణ, మేకల శీను, రామినేని శీను, కీత లక్ష్మీనారాయణ, రామినేని సైదమ్మ ,చిత్తలూరి వీరబాబు, గోపతి నరసయ్య, బత్తిని రాజయ్య, మీసాల రాజేష్, కొండమడుగుల నరేష్, దుద్దేల నరేష్ ,ఇరుగు మధు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) స్ఫూర్తితో ప్రజా పోరాటాలను చేస్తాం

## - ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 21(ప్రజాజ్యోతి):**కామ్రేడ్ జలగం జనార్ధన్ (జున్ను) నాలుగవ వర్ధంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు చంద్ర పుల్లారెడ్డి నగర్ లో తన విగ్రహాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవిష్కరించారు అనంతరం సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ జున్ను ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విప్లవ స్ఫూర్తి కి నిలువెత్తు నిదర్శనమని అన్నారు ఆయన ఆలోచనలు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుతూ ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు ఈ జిల్లాలో సిపిఐ ఎంఎల్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చేస్తుందని అన్నారు దేశంలో మోడీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నించే ప్రతి ఒక్కరిని చిత్రహింసలకు గురి చేస్తూ ఎన్కౌంటర్లు చేస్తూ రాజ్య హింసను కొనసాగిస్తున్నారు ఆ క్రమంలోనే మావోయిస్టులను, వారితోపాటు అమాయక గిరిజనులను పిట్టల్లాగా కాల్చి చంపుతున్నారని అన్నారు శాంతి చర్చలు చేద్దామని మేధావులు అన్ని రాజకీయ వర్గాలు ముందుకు వచ్చిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన ఆటవిక న్యాయాన్ని కొనసాగిస్తుంది ఆ క్రమంలోని ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావుతోపాటు 27 మంది నక్సల్స్ పేరుతో దారుణంగా కాల్చంపారు మా పార్టీ తరపున ఎన్కౌంటర్ను ఖండిస్తూ వారికి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఎన్కౌంటర్లు ఆపి చర్చ జరపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కామ్రేడ్ జున్ను నేటి తరానికి ఒక మార్గదర్శిని ఆయన పోరాటాలు పేద ప్రజల కోసం తను చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు శత్రువులు పోలీసులు ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన భయపడకుండా తన ఆఖరి శ్వాస వరకు పేద ప్రజల పక్షాన పోరాడిన విప్లవ దీశాలని అన్నారు. ఈ జిల్లాలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మోసలైన్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న,, గొడ్డలి నరసన్న, వాసా పల్లయ్య, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం రేణుక, ఉపాధ్యక్షురాలు సంతోషి జిల్లా నాయకులు ఐతరాజు పద్మ పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్ ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వీరబాబు కట్టా రమేష్ గొడ్డలి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి.

## -దేశాన్ని ఐటి రంగంలోకి నడిపించిన యువ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ

## -గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదా రావు



**మునగాల మే 21 (ప్రజా జ్యోతి): –**మునగాల మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకను గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదారావ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఐటి రంగంలోకి నడిపించిన యువ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని, అలాంటి మహానేత వర్ధంతి రోజున ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడు దృఢ సంకల్పం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస్, మండవ శ్రీనివాస్ (గాలి మిషన్), చెక్క కిషోర్, శెట్టి శ్రీను, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

**సూర్యాపేట టౌన్,మే 21(ప్రజాజ్యోతి):**భారతదేశంలో నేటి డిజిటల్ అభివృద్ధికి ఆద్యుడు మాజీ ప్రధాని,భారతరత్నరాజీవ్ గాంధీ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. నేడు భారతదేశ ప్రజలు అనుభవిస్తున్న అభివృద్ధి పలాల కల్పనకు రాజీవ్ గాంధీ కృషి కారణమన్నారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత సాధించాలని తెలిపారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గాంధీ కుటుంబం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలి, కాంగ్రెస్ నాయకులు ఆయుబుఖాన్, ఆలేటి మాణిక్యం ,నాగుల వాసు, మన్నెం మల్లేష్ ,మురళి ,చికూరి వెంకన్న ,గొట్టిపర్తి ప్రసాద్ ,నాంపల్లి వేణు ,పవన్ ,సిరాజ్ ,సైదులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరపరాకు అంతరాయం

**అనంతగిరి, మే 21 (ప్రజా జ్యోతి)**అనంతగిరి మండలంలోని అనంతగిరి సబ్ స్టేషన్ లో 11కెవి అమీనాబాద్ ఫీడర్ మీద చెట్టు కొమ్మలు తొలగించే కార్యక్రమం నిమిత్తం నేడు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు పాత గోల్ తండా, కొత్త గోల్ తండా మరియు మిట్యతండా గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అనంతగిరి ఏఈ ప్రకటనలో తెలిపారు

# జలవిహార్ జర్నలిస్టుల జాతరకు తండోపతండాలుగా తరలి వెళ్దాం



## - టీయూడబ్ల్యూజె నల్గొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్

**నకిరేకల్ మే 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని జలవిహార్ లో ఈనెల 31 వ తేదీన తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ జర్నలిస్టుల జాతర సభకు జర్నలిస్టులు తండోపతం డాలుగా తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లడుతు టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 31 వ తేదీ న 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలిరావాలని 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరి గా టీజెఎఫ్ ఆవిర్భవించిందన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధించడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. టీ జె ఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్బంగా హైదరాబాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీ ల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్న లిస్టు సోదరులు కావాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ పాత్ర అన్ని అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంలో టీజేఎఫ్ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలోకి అడుగుతున్న శుభ సందర్భంలో వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జర్నలిస్టు జాతరకు నకిరేకల్ నియోజకవర్గంలో నుంచి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అన్నబోయిన మట్టయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలె%శీ%క గురుపాదం లు టీజేఎఫ్ ప్రస్థానాన్ని కూలంకషంగా వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజు పల్లి వీరస్వామి,చిన్న పత్రికల ప్రతినిధి కమిటీ ఉపాధ్యక్షులు వేణు,జిల్లా కార్యదర్శి మూడ వేణు, రామసాయిలు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంబంపాటి సతీష్, శంకర్, జిట్టా నరేష్, పొడిచేటి ప్రభాకర్, గంధమల్ల యల్లయ్య, వడ్లకొండ రామ సాయిలు, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శు లు కొమ్ము యాదగిరి, శిరస్సు రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా కొల్లోజు శ్రీకాంత్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు, దేగటి శ్రీను, సామ వెంకటరెడ్డి, ఒంటెపాక అంబేద్కర్,







కార్యదర్శులు బొడిగ విజయ్,గుండ్లపల్లి వెంకన్న, మునిగ లింగమలు, కదిర వీరేందర్ సంయుక్త కార్యదర్శి రేపాల రంగనాథ్, కార్యవర్గ సభ్యులుగా సింగం వెంకన్న, వంశీ, దేశ పోయిన సాయికుమార్,రామగిరి వెంకటేష్, కొల్లు నరేష్,చిట్యాల మండలం అధ్యక్షుడు కారంపూడి మధు, ప్రధాన కార్యదర్శి వాస రామ్మోహన్, కోశాధికారి చేన్నోజు చంద్రశేఖర్,రంగనాదు,సంతోష్ శ్రావణ్, విజయ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న మఠంపల్లి మండల సిపిఐ మహాసభలు జయప్రదం చేయండి



**మఠంపల్లి మే 21 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం వరదాపురం గ్రామంలో మే 25న జరగనున్న సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం నాడు ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ మఠంపల్లి మండలంలో పోడు భూముల సమస్యలను పరిష్కారం చేయాలని,మండల వ్యాప్తంగా ఉన్న అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,మండలంలోని అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణం చేసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించినప్పటికీ అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించు కోలేకపోతున్నారని ఆయన అన్నారు. మండలంలో అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున ఇక్కడి విద్యార్థులకు ఐటిఐ కాలేజీ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించాలని మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం జరపాలని,మఠంపల్లి మండలం గా ఏర్పడి సుమారు నాలుగు దశాబ్దాలు కావస్తున్నా నేటికీ జరగాల్సిన%శీ%త అభివృద్ధి జరగలేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యల పరిష్కార కొరకు మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ మహాసభ ఉద్దేశించబడిందని 25వ తేదీ వరదాపురంలో జరిగే మండల మహాసభకు మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ లాల్య నాయక్ సిపిఐ సీనియర్ నాయకులు దాశరధి రామకృష్ణ,అమరారపు వెంకటయ్య కొండారెడ్డి నాగేశ్వరరావు జలాలుద్దీన్ తదితరులు ఉన్నారు

# నిడమనూరు కస్తూర్భీకు 'ఇంటర్ కళాశాల" మంజూరు




**నిడమనూరు,మే 21 (ప్రజాజ్యోతి):** నిడమానూరు కస్తూర్భీ గాంధీ బాలికల విద్యాలయం(కేజీబివి)కు ఇంటర్ మంజూరైనట్లు నిడమనూరు మండల విద్యాధికారి లావూరి వెంకన్న,కేజీబివి స్పెషల్ ఆఫీసర్ పద్మజ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ కళాశాలల్లో బైపిసి విభాగంలో40సీట్లు,ఎం ఎల్ టి విభాగంలో 40సీట్లు ల చోప్పున మంజూరైనట్లు బుధవారం వారు వెల్లడించారు. నిడమనూరు ,ఇతర మండలాలకు చెందిన అర్హులైన బాలికలు ఈ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. నిడమనూరు,పరిసర మండలాల విద్యార్థినిలు(బాలికలు) ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. పూర్తి వివరాలకు నిడమనూరు కస్తూర్భీ గాంధీ బాలికల స్పెషల్ ఆఫీసర్ పద్మజ ఫోన్ నెంబర్ 7981086396 సంప్రదించగలరు. కళాశావ మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,డిఐఈవో,డీఈవో,జిసిడివో లకు నిడమనూరు కస్తూర్భీ గాంధీ బాలికల స్పెషల్ ఆఫీసర్ పద్మజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల కర్షకుల పేదల వారికి అండగ నిలి చేది కమ్యూనిస్టులే

## -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



**మునగాల మే 21 (ప్రజా జ్యోతి): -**కార్మికుల కర్షకుల మధ్యతరగతి జీవులకు అండగా నిలి చేది కమ్యూనిస్టు లే నాని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నా చంద్రశేఖర్ అన్నారు బుధవారం మునగాల మండల కేంద్రంలో జరిగిన మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చట్ట సభల్లో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలు పెరగని పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని ఉన్నారు. మునగాల పరగానాలు భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ సాయుధ పోరాటం లో నిజాం నిరంకుశ పాలనలో వ్యతిరేకంగా పోరాటాలు చేసిన గడ్డ మునగాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో దేశ సమగ్రతకు సమైక్యతకు కమ్యూనిస్టులు అంకితమై పని చేస్తున్నారని ఎలాంటి ప్రతిఫలక్ష లేకుండా పనిచేస్తున్న లక్షలాది మంది కార్యకర్తలు నుండే సిపిఐ 100 సంవత్సరాలుగా సజీవంగా ఉందని అన్నారు. అంతకుముందు సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జెండాను ఎగరవేశారు. సిపిఐ మండల కార్యదర్శిగా చిలంచర్ల ప్రభాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ కృషి చేస్తానని, గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు వేసి పార్టీ మరింత పుంజుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి శ్రీనివాస్ సాలె రవి శివా నాయక్ ప్రజాసంఘాల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు



**హుజూర్ నగర్, మే 21 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.